అవినీతిపై అక్షర సమరం
మన అంకుశం
సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 170 | శుక్రవారం 23 అక్టోబర్ 2026 | పేజీలు : 4 | వెల : 3/-

# 40 ఏళ్ల వేడుకలకు సిద్ధమైన ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ ముస్తాబు

## ముఖ్య అతిథిగా హాజరుకానున్న ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్




**(అంకుశం, విజయవాడ, అక్టోబర్ 23):**
విజయవాడలో ఉన్న డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం 40 వసంతాలు పూర్తి సందర్భంగా ఈ నెల 26న రూబీ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి. చంద్రశేఖర్ వెల్లడించిన వివరాల మేరకు.. నవంబర్ 1, 2026 నాటికి యూనివర్సిటీ ఏర్పాటై 40 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా విజయవాడలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళావేదికలో వేడుకలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. విజయవాడలోని డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం సిల్వర్ జూబ్లీ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో రిజిస్ట్రార్ సాయి సుధీర్‌తో కలిసి వైస్ ఛాన్సలర్ చంద్రశేఖర్ వివరాలను వెల్లడించారు. దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు దూరదృష్టితో 1986లో స్థాపించిన ఈ విశ్వవిద్యాలయం వైద్య విద్యారంగంలో దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఎన్టీఆర్ ఆలోచనతో ప్రారంభమైన ఈ విద్యా సంస్థ నాలుగు దశాబ్దాలుగా వైద్య, ఆరోగ్య విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తూ, అంచెలంచెలుగా విస్తరించిందని పేర్కొన్నారు. ఈ వేడుకలకు భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరవుతారని వైస్ ఛాన్సలర్ తెలిపారు. రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు. నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) అధ్యక్షుడు డాక్టర్ ఎం.కె. రమేశ్ ప్రత్యేక ఆహ్వానితుడిగా హాజరవుతారని వెల్లడించారు.

# నామినేషన్లు వేసే అభ్యర్థులకు వ్యక్తిగత భద్రత

### -- చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎస్ఈసీ ఆదేశం

**(అంకుశం, అమరావతి, అక్టోబర్ 23):**
జడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్ల సందర్భంగా ప్రత్యర్థుల నుంచి అడ్డంకులు ఏర్పడితే అలాంటి వారికి అవసరమైతే వ్యక్తిగత భద్రత కల్పించి సహాయం అందించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) అనిల్ చంద్ర పునేఠా రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, ఎస్పీలను ఆదేశించారు. రాష్ట్రంలో మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలు (ఎంపీటీసీలు), జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలు (జెడ్పీటీసీలు)కు ఎన్నికల



నిర్వహణకు సంబంధించి ఈ నెల 19న ఎస్ఈసీ నోటిఫికేషన్ జారీ చేసింది. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 21 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. నామినేషన్లు దాఖలు చేసుకునే గడువు శుక్రవారం సాయంత్రం 5 గంటలకు ముగుస్తుంది. ఈ నేపథ్యంలో నామినేషన్లు దాఖలు చేసుకోవడానికి అడ్డుపడ్డారని ఎవరైనా ఫిర్యాదు చేస్తే వెంటనే స్పందించి గడువు ముగిసేలోపు నామినేషన్లు దాఖలు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# రామచంద్రపురంలో ఎన్నికల ప్రచారంలో మంత్రి సుభాష్,సానా సతీష్,ఎంపీగంటి హరీష్

## చైర్మన్ అభ్యర్థి మేడిశెట్టి శేషారావు అందరూ కృషి చేయాలి

## గత మెజార్టీని అధిగమించేలా శేషారావును గెలిపించండి

**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 23:**
రామచంద్రపురం మున్సిపల్ ఎన్నికల ప్రచారం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగుతోంది. కూటమి చైర్మన్ అభ్యర్థి మేడిశెట్టి శేషారావు విజయమే లక్ష్యంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు, అమలాపురం ఎంపీ గంటి ఎజారీష్ మాధుర్ బాలయోగి శుక్రవారం పట్టణంలోని 28, 31 తదితర వార్డుల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మేడిశెట్టి శేషారావును, ఆయా వార్డుల్లో కూటమి తరపున బరిలో ఉన్న అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి వాసంశెట్టి సుభాష్ నాయకత్వంలో పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల మద్దతు లభిస్తే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నాయకుల సమష్టి ప్రచారం చేశారు.
మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎంపీలు



సానా సతీష్ బాబు, గంటి హరీష్ మాధుర్ బాలయోగి ఒకే వేదికపైకి వచ్చి ప్రచారం నిర్వహించడం కూటమి శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ అభ్యర్థులను ప్రజలకు పరిచయం చేయడంతో పాటు, పట్టణ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. - మిగతా2లో

# గ్రామీణయువ క్రికెటర్లప్రతిభకు ఆర్డీటీ ప్రోత్సాహం



## అనంత క్రీడా గ్రామంలో ప్రారంభమైన టాలెంట్ హంట్ రెండో దశ..

## మడకశిర, హిందూపురం, పెనుకొండ, పుట్టపర్తి క్రీడాకారుల హాజరు

## మచ్చా రామలింగారెడ్డి చైర్మన్ క్రికెట్ డెవలప్మెంట్ ఆర్డిటి

**అంకుశం స్పోర్ట్స్ ప్రతినిధిఅనంతపురం: అక్టోబర్ 23**
అనంతపురం జిల్లాలో ప్రతిభ ఉన్న యువ క్రికెటర్లను గుర్తించి ప్రోత్సహించాలన్న లక్ష్యంతోగ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రికెట్ ప్రతిభను వెలికితీసి, వారికి మెరుగైన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ మంచో ఫెర్రర్ ప్రత్యేక చొరవ చూపి నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని యువ క్రికెటర్లందరూ ఉపయోగించుకోవాలని మచ్చా రామలింగారెడ్డి చైర్మన్ ఆర్డిటి క్రికెట్ డెవలప్మెంట్ కమిటీ పిలుపునిచ్చారుఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టాలెంట్ హంట్ రెండో దశ నేడు ఆర్డిటి క్రీడా మైదానంలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్డిటి క్రికెట్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ మచ్చా రామలింగారెడ్డి పాల్గొన్నారు.. ఈ సందర్భంగా మచ్చా - మిగతా2లో







# అభివృద్ధికి ఓటు వేయండి.. ఐదేళ్లు ప్రజలకు సేవకులుగా పనిచేస్తాం:

## ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు.

**అంకుశం న్యూస్ రాయదుర్గం రిపోర్టర్ అక్టోబర్ 23** రాయదుర్గం పట్టణంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా కూటమి ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని, ఈ అభివృద్ధికి ప్రజలు పట్టం కట్టబోతున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాయదుర్గం పట్టణంలోని 8,9,10వ వార్డుల్లో శుక్రవారం ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తమకు ఓటర్ల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. పట్టణంలోని అన్ని వార్డుల్లోనూ కూటమి అభ్యర్థులు ఘనవిజయం సాధిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. గత రెండేళ్లలో రాయదుర్గం పట్టణ అభివృద్ధికి దాదాపు రూ.260 కోట్లతో వివిధ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. వీటిలో కొన్ని పనులు పూర్తయ్యాయని, మరికొన్ని పురోగతిలో ఉన్నాయన్నారు. పట్టణంలోని ఏ వార్డుకు వెళ్లినా సీసీ రోడ్లు, మురుగునీటి కాలువలు, మంచినీటి సరఫరా వ్యవస్థ విస్తరణ పనులు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. త్వరలో వీధి దీపాలను సైతం మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని, రాయదుర్గం పట్టణాన్ని సుందర నందనవనంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజల కోసం తాము చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతిఫలంగా కూటమి అభ్యర్థులకు ఓటు వేయాలని ప్రజలను కోరుతున్నామన్నారు. ఐదేళ్ల పాటు ప్రజలకు సేవకులుగా పనిచేస్తూ, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం, చంద్రబాబు



నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం, పవన్ కల్యాణ్ సహకారంతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగంగా ముందుకు సాగుతున్నాయని తెలిపారు. ఈ మూడు పార్టీల కూటమి అభ్యర్థులకు ప్రజల ఆశీస్సులు ఉన్నాయని, మున్సిపల్ ఎన్నికల్లో ఘనవిజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి టెంకశాల హనుమంతు అత్యధిక మెజారిటీతో గెలుపొందడం ఖాయమన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల సందర్భంగా తనపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేయించారని, రాయదుర్గం నుంచి తనను దూరం చేయాలని ప్రయత్నించారని కాలవ ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అడ్డుకోవడంతోపాటు, నామినేషన్లు వేసిన వారిని ఉపసంహరించుకునేలా బెదిరింపులు, దౌర్జన్యాలకు పాల్పడ్డారని విమర్శించారు. అయినప్పటికీ టీడీపీ నాయకులు, కార్యకర్తలు ధైర్యంగా నిలబడి ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేశారని గుర్తుచేశారు. ప్రస్తుత ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులు సైతం స్వేచ్ఛగా నామినేషన్లు దాఖలు చేసి ప్రచారం నిర్వహిస్తున్నారని, తన వార్డులో కూడా వైసీపీ అభ్యర్థులు పోటీలో ఉన్నారని కాలవ తెలిపారు. ఎవరినీ అడ్డుకోకుండా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగేలా చూస్తున్నామని చెప్పారు. ప్రజలు ఎవరికి ఓటు వేస్తే వారే గెలుస్తారనే విశ్వాసంతో ఎన్నికలను ఎదుర్కొంటున్నామని, తమ అభివృద్ధి కార్యక్రమాలను గుర్తించి ప్రజలు కూటమికి మద్దతు ఇస్తారనే నమ్మకం ఉందన్నారు. ప్రజల ఆశీస్సులు, అండదండలు ఉన్నంతవరకు కూటమి విజయాన్ని ఏ శక్తీ అడ్డుకోలేదని ధీమా వ్యక్తం చేశారు. జగన్‌మోహన్‌రెడ్డి వందమందిని తీసుకొచ్చినా చంద్రబాబు నాయుడు నాయకత్వానికి ఎలాంటి హాని చేయలేరని వ్యాఖ్యానించారు. చంద్రబాబు నాయకత్వం మరింత బలోపేతం అవుతుందే తప్ప బలహీనపడే పరిస్థితి లేదన్నారు. రాయదుర్గం మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు అఖండ మెజారిటీతో విజయం సాధిస్తారని, తమపై నమ్మకం ఉంచి ఆదరిస్తున్న ప్రజలకు ఎల్లప్పుడూ కృతజ్ఞులమై ఉంటామని కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, బిజెపి వసుందర దేవి, బిజెపి పట్టణ అధ్యక్షుడు అంబోజి రావ్, 8వ వార్డు టిడిపి అభ్యర్థి డబ్బిడి శివ, 9వ వార్డు బిజెపి అభ్యర్థి నాగరత్నమ్మ, 10వ వార్డు టిడిపి అభ్యర్థి అన్నే వీరేశ్, సెంట్రల్ స్టోర్ అధ్యక్షుడు పూజరి శివ,బంగి శంకర్,బట్టి తిప్పేస్వామి, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరంలో బీజేపీ అభ్యర్థులకు మద్దతుగా మంత్రి సత్యకుమార్ యాదవ్ సతీమణి త్రివేణి...



**అంకుశం న్యూస్,ధర్మవరం, అక్టోబర్:23** ధర్మవరం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం కొనసాగుతోంది. ఇందులో భాగంగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్యాశాఖ మంత్రి, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ సతీమణి త్రివేణి శుక్రవారం ఉదయం ధర్మవరం పట్టణంలోని పలు వార్డుల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. బీజేపీ తరపున పోటీ చేస్తున్న 46వ వార్డు అభ్యర్థి జింకా భారతి, 16వ వార్డు అభ్యర్థి కృష్ణాపురం రజియా బేగం,19వ వార్డు అభ్యర్థి గుండా పద్మావతి లతో కలిసి ఆయా వార్డుల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా త్రివేణి ఆయా వార్డుల ప్రజలతో మాట్లాడి, బీజేపీ అభ్యర్థులను కమలం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని, వార్డుల అభివృద్ధికి కృషి చేసే అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ధర్మవరం పట్టణ అభివృద్ధి, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు ప్రజలు తమ మద్దతు తెలపాలని కోరారు. అదేవిధంగా ధర్మవరం మున్సిపల్ చైర్మన్ పదవికి ఎన్డీఏ కూటమి తరపున పోటీ చేస్తున్న పరిశే సుధాకర్ ని సైకిల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని త్రివేణి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు ప్రజలు అండగా నిలిచి, ఎన్నికల్లో విజయాన్ని అందించాలని ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ సతీమణి త్రివేణి ప్రజలను కోరారు.

## గ్రామీణయువ క్రికెటర్లప్రతిభకు ఆర్డీటీ ప్రోత్సాహం

-మొదటిపేజీ తరువాయి

రామలింగారెడ్డి మాట్లాడుతూ రెండో దశలో భాగంగా మడకశిర, హిందూపురం, పెనుకొండ, పుట్టపర్తి ప్రాంతాలకు చెందిన క్రీడాకారులు 91 మంది పాల్గొన్నారు. క్రీడాకారుల బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ నైపుణ్యాలను ఎంపిక కమిటీ సభ్యులు, కోచ్‌లు పరిశీలించి మూడోదశ సెలక్షన్కు ఎంపిక చేస్తారని తెలిపారు ప్రతిభను గుర్తించి సరైన శిక్షణ అందించడం ద్వారా భవిష్యత్‌లో ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించే క్రీడాకారులను తీర్చిదిద్దడమే టాలెంట్ హంట్ ప్రధాన ఉద్దేశమని మచ్చ రామలింగారెడ్డి అన్నారు. రెండో దశలో ఎంపికైన ప్రతిభావంతులకు తదుపరి శిక్షణ, ఎంపిక ప్రక్రియలో అవకాశం కల్పించనున్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, కోఆర్డినేటర్ ప్రవీణ్, సెలెక్టర్లు ప్రదీప్, విజయరాజు, యోగానంద కోచ్ లు ఎస్.ఎల్.ఎన్ ప్రసాద్, హరినాథ్ రెడ్డి, మోహన్, రాజశేఖర్,, విజయ్, సల్మాన్ పాల్గొన్నారు

## రామచంద్రపురంలో ఎన్నికల ప్రచారంలో మంత్రి సుభాష్,సానా సతీష్,ఎంపీగంటి హరీష్

-మొదటిపేజీ తరువాయి

మంత్రి సుభాష్ చొరవతో రామచంద్రపురం పట్టణంలో సుమారు రూ.80 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొంటూ, పట్టణ రూపురేఖలను మార్చేందుకు ఆయన చేస్తున్న కృషిని ప్రజలు పరిశీలించాలని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి చేశాం.. చేస్తున్నాం..అన్న నిబద్ధతతో కూటమి నాయకత్వం ముందుకు సాగుతోందని సానా సతీష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ.. రామచంద్రపురం పట్టణంతో పాటు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు గమనించాలని కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మున్సిపల్ చైర్మన్ కూటమి అభ్యర్థి మేడిశెట్టి శేషారావు, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, నియోజకవర్గ పరిశీలకురాలు మజ్జి పద్మావతి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పప్పుల మసేను (రేవు శ్రీను) కూటమి పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇదేం పాలన..ఎన్నికల అధికారుల ముందే దాడులు

**-- వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు నామినేషన్లు వేయకుండా అడ్డంకులు**

**-- మీడియా సమావేశంలో మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి**

**(అంకుశం, అమరావతి, అక్టోబర్ 23):** రాష్ట్రంలో పాలన అధ్వాన్నంగా తయారైందని, కనీసం ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లు కూడా వేసుకోలేని పరిస్థితి నెలకొందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. తాడేపల్లిలో వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జగన్‌మోహన్‌రెడ్డి ఏమన్నారంటే.. నామినేషన్లు వేసేందుకు వెళ్తున్న వైఎస్సార్‌సీపీ అభ్యర్థులపై టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఎన్నికల అధికారుల ముందే దాడులకు పాల్పడుతున్నా పోలీసులు ప్రేక్షకపాత్ర వహిస్తున్నారని ఎన్నికల్లో పోటీ చేసే హక్కును కాపాడాల్సిన ఎన్నికల వ్యవస్థే బాధితులకు న్యాయం చేయలేని పరిస్థితి ఏర్పడింది. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 25 వరకు తుది అభ్యర్థుల జాబితా ప్రకటనను వాయిదా వేయాలని, నామినేషన్లు వేయలేకపోయిన అభ్యర్థుల ఫిర్యాదులు, పత్రాలు, ఎలక్ట్రానిక్ ఆధారాలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించిన నేపథ్యంలోనూ పరిస్థితిలో మార్పు కనిపించడం లేదని ధ్వజమెత్తారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో జరుగుతున్న పరిణామాలను ఆధారాలతో సహా గవర్నర్, రాష్ట్ర ఎన్నికల కమిషన్, సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లాం. సుప్రీంకోర్టు జోక్యం చేసుకున్నా సీఎం చంద్రబాబు, రాష్ట్ర ఎన్నికల కమిషన్, పోలీసు వ్యవస్థలో మార్పు కనిపించడం లేదు. రాష్ట్రంలో 19 మున్సిపాలిటీల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అడ్డుకున్న ఘటనలకు ఆధారాలతో సహా సుప్రీంకోర్టును ఆశ్రయించాం. కానీ రీనామినేషన్ ప్రక్రియను పరిమితంగా మాత్రమే అనుమతించారు. మైదుకూరులో అన్ని వార్డులకు అవకాశం ఇచ్చారు. తిరుపతిలో మిగిలిన 18 వార్డులకు, కడపలో 11 వార్డులకు, రాజంపేటలో మరో 11 వార్డులకు మాత్రమే అవకాశం కల్పించారు. కడప కార్పొరేషన్‌లో మొత్తం 66 వార్డులు ఉంటే, గతంలో రెండు వార్డుల్లో మాత్రమే పోటీకి అవకాశం కల్పించారు. ఇప్పుడు మరో 11 కలిపినా మొత్తం 13 వార్డులకే పరిమితం అవుతోంది. రాజంపేటలో 32 వార్డులకు గాను గతంలో మూడు వార్డుల్లో మాత్రమే పోటీకి అవకాశం ఉండగా, ఇప్పుడు మరో 11 వార్డులకు అనుమతిస్తున్నారు. అంటే మొత్తం 14 వార్డులకే పోటీ.. మిగిలిన 18 వార్డుల్లో పోటీ ఉండదు. ఇది సుప్రీంకోర్టు ఆదేశాలను పాటించడమా అని ప్రశ్నించారు. పుంగనూరు, రాయచోటి, పిడుగురాళ్ల, ఎర్రగుంట్ల, కమలాపురం, గురజాల, దాచేపల్లి, దర్శి, గుత్తి, మైదుకూరు, రాజంపేట, జమ్మలమడుగు, తిరుపతి, పులివెందుల, కడప, ప్రొద్దుటూరు, బద్వేలు, తాడిపత్రి, కనిగిరి తదితర ప్రాంతాల్లో నామినేషన్ల దశలో అడ్డంకులు ఎదురయ్యాయి. చిత్తూరు, నగరి, చిలకలూరిపేట, నెల్లూరు వంటి చోట్ల స్క్రూటినీ పేరుతో వైఎస్సార్‌సీపీ అభ్యర్థిత్వాలను తొలగించారు.

నామినేషన్ల ప్రక్రియలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను రకరకాల అడ్డంకులు సృష్టిస్తున్నారు. మొదటగా అభ్యర్థులను పోలీస్ స్టేషన్లకు పిలిపించి బెదిరించడం, బైండోవర్ చేయడం, ముందస్తు అరెస్టులు చేయడం. రెండోది, అభ్యర్థులకు సహకరించే నాయకులను గృహనిర్బంధం చేయడం. మూడోది, నామినేషన్ కేంద్రాలను తమ ఆధీనంలోకి తీసుకుని ప్రతిపక్ష అభ్యర్థులను లోపలికి వెళ్లనివ్వకపోవడం. నాలుగోది, ఎన్నికల అధికారులు చూస్తుండగానే నామినేషన్ పత్రాలను లాక్కొని చింపేయడం. ఐదోది, దాడులను అడ్డుకోకుండా బాధితులైన అభ్యర్థులనే కేంద్రాల నుంచి బయటకు పంపించడం. ఆరోది, దాడులకు గురైన వారిపైనే కేసులు పెట్టి ఇంటికే పరిమితం చేయడం లేదా జైలుకు పంపించడం. ఏడోది, స్క్రూటినీ పేరుతో నామినేషన్లు తిరస్కరించడం, సంతకాలు ఫోర్జరీ చేసి ఉపసంహరించుకున్నట్లు చూపించడం.

## మున్సిపల్ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ విస్తృత ప్రచారం:

**వెంకటరమణను గెలిపించాలని పిలుపు.**



**అంకుశం న్యూస్ రాయదుర్గం రిపోర్టర్ అక్టోబర్ 23** రాయదుర్గం మున్సిపల్ ఎన్నికల బరిలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ. ఏ .ఏ. పి చైర్మన్ అభ్యర్థి వెంకటరమణ మరియు కౌన్సిలర్ అభ్యర్థుల విజయానికి నియోజకవర్గంలో విస్తృత ప్రచారం కొనసాగుతోంది. ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాల తరహాలో రాయదుర్గంలోనూ ఉచిత నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం, స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు ప్రజల్లోకి వెళ్తున్నాయి. ఈ విస్తృత ప్రచారంలో పార్టీ ముఖ్య నాయకులు ఎస్ కే అబ్దుల్లా, కృష్ణారెడ్డి మరియు భారీగా పార్టీ కార్యకర్తలు పాల్గొని ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను చైతన్య పరిచారు. పార్టీ శ్రేణుల ఉత్సాహంతో ప్రచార పరిసరాలు మార్మోగాయి.ఈ విస్తృత ప్రచారంలో పార్టీ ముఖ్య నాయకులు ఎస్ కే అబ్దుల్లా, కృష్ణారెడ్డి మరియు భారీగా పార్టీ కార్యకర్తలు పాల్గొని ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను చైతన్య పరిచారు. పార్టీ శ్రేణుల ఉత్సాహంతో ప్రచార పరిసరాలు మార్మోగాయి.ప్రచారంలో భాగంగా చైర్మన్ అభ్యర్థి వెంకటరమణ మాట్లాడుతూ.. పట్టణ అభివృద్ధి, పారదర్శక పాలన కేవలం ఆమ్ ఆద్మీ పార్టీతోనే సాధ్యమన్నారు. మున్సిపాలిటీలో అవినీతిని అంతమొందించి, ప్రజల ముంగిటకే పౌర సేవలను అందిస్తామని హామీ ఇచ్చారు. రాయదుర్గం పట్టణ ఓటర్లు చీపురు గుర్తుకు ఓటు వేసి, చైర్మన్ అభ్యర్థి వెంకటరమణతో పాటు కౌన్సిలర్ అరుణ బొమ్మిశెట్టి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ నాయకులు పత్రికా ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు.

## ప్రశాంతంగా ముగిసిన నామినేషన్ల ప్రక్రియ -46మంది అభ్యర్థులు నామినేషన్లు



**రాప్తాడు అంకుశం న్యూస్ అక్టోబర్ 23** స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా రాప్తాడు లో ఎంపీటీసీ నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం సాయంత్రం ప్రశాంతంగా ముగిసింది. మొదటి, రెండో రోజు టిడిపి, వైసిపి మధ్య స్వల్ప ఉద్రిక్తతకు దారి తీయడంతో రెండో రోజు కూడా వైసిపి అభ్యర్థులు నామినేషన్లు వేయలేకపోయారు. మూడో రోజు శుక్రవారం జిల్లా ఉన్నతాధికారుల ప్రత్యేక చొరవతో వైసిపి నాయకులు ఎంపీటీసీ అభ్యర్థులుగా నామినేషన్లు వేశారు. అవాంఛనీయ సంఘటనలు చేసుకోకుండా జిల్లా ఎస్పీ పి.జగదీష్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. శుక్రవారం ఉదయం నుంచి వైసీపీ ఎంపీటీసీ అభ్యర్థులు నామినేషన్ వేసేందుకు పోలీసులు పట్టిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఉదయమే రాప్తాడు మండల కేంద్రానికి చేరుకుని ఇక్కడ పరిస్థితులను ఏఎస్పీ అశ్విన్ మణిదీప్ కాకుమాను, సీఐ వెంకటేసులుతో కలిసి సమీక్షించారు. అదేవిధంగా సాయంత్రం అసిస్టెంట్ కలెక్టర్ సూయిష్ కుమార్ నామినేషన్ ప్రక్రియను పరిశీలించారు. టీడీపీ తరపున 24, వైసీపీ తరపున 20, స్వతంత్ర అభ్యర్థులుగా ఇద్దరు నామినేషన్లు వేశారు.

## జడ్పీటీసీ బరిలో స్వతంత్ర అభ్యర్థి వి.ఎం. రామాంజనేయులు

**అనంతపురంలో నామినేషన్ దాఖలు..**

**గ్రామీణాభివృద్ధి, పేదలకు న్యాయసేవలపై ప్రత్యేక దృష్టి**



**( అంకుశం న్యూస్) అనంతపురం( డి హీరేహాళ్ ) అక్టోబర్ 23:** డి. హీరేహాళ్ మండల జడ్పీటీసీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసేందుకు సోమలాపురం గ్రామానికి చెందిన వి.ఎం. రామాంజనేయులు శుక్రవారం అనంతపురంలో నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవసరమైన నామినేషన్ పత్రాలను సంబంధిత అధికారులకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథ్ పాల్గొన్నారు.

**న్యాయవాదిగా అనుభవం..**

**ప్రజాసేవపై ఆసక్తి**

వి.ఎం. రామాంజనేయులు జిల్లా కోర్టులో క్రిమినల్ న్యాయవాదిగా పనిచేస్తున్నారు. ఎం.టెక్, ఎల్ఎల్ఎం విద్యార్హతలు కలిగిన ఆయన న్యాయవాద వృత్తిలో అనుభవం సంపా దించారు. పేదలకు న్యాయసేవలు అందించడంతో పాటు, బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ)కి కొన్నేళ్లుగా న్యాయ సలహాదారుగా సేవలందించారు. న్యాయపరమైన అంశాలపై అవగాహనతో పాటు ఆంగ్ల భాషపై పట్టున్న వ్యక్తిగా ఆయనకు గుర్తింపు ఉంది.

**గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యం**

జడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో మండల అభివృద్ధికి సంబంధించి గ్రామాల్లో తాగునీరు, రహదారులు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల మెరుగుదల కీలక అంశాలుగా నిలుస్తున్నాయి. అదేవిధంగా పేదలకు న్యాయసహాయం అందుబాటులోకి తీసుకురావడం, యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా కృషి చేయడం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది. స్వతంత్ర అభ్యర్థిగా వి.ఎం. రామాంజనేయులు నామినేషన్ దాఖలు చేయడంతో డి. హీరేహాళ్ మండల జడ్పీటీసీ ఎన్నికల బరిలో ఆయన నిలిచారు.

## వై ఎస్ ఆర్ సి పి విజయం కోసం ప్రచారం



**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 23** ధర్మవరం పట్టణం,41వ వార్డు(మారుతీనగర్) ”వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ”,”శ్రీ.కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి గారి ఆశీస్సులతో” మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థి–శ్రీమతి.యర్ర గుంట్ల.భాగ్యలక్ష్మి గారు,(ఫ్యాన్ గుర్తు),మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి–కాచర్ల ఆంజనేయులు గారి గుర్తు”ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించి అఖండ మేజారిటితో గెలిపించాలని ప్రచారం చేస్తున్న–యర్రగుంట్ల. భాగ్యలక్ష్మి, బడన్నల్లి. కేశవరెడ్డి,అనిల్ రెడ్డి,చందన రెడ్డి,దేవరకొండ రమేష్,క్రిష్ణారెడ్డి,శివ రాయల్,విశ్వనాధ్ రాజారెడ్డి, శేఖర,క్రిష్ణమూర్తి,మహిళా నాయకురాల్లు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# వంగవీటి రాధాకు భారీ మెజారిటీ తథ్యం: విజయవాడఎంపీ కేశినేని చిన్ని





**అంకుశం న్యూస్ విజయవాడ అక్టోబర్ 23** విజయవాడ తూర్పు నియోజకవర్గంలో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌తో కలిసి కూటమి పార్టీల తరపున బలపరిచిన మేయర్ అభ్యర్థి వంగవీటి రాధాతో పాటు వివిధ డివిజన్లలో పోటీ చేస్తున్న కార్పొరేటర్ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా 11వ డివిజన్‌లో జనసేన, బీజేపీ బలపరిచిన కార్పొరేటర్ అభ్యర్థి భాగం సాయి ప్రసాద్, 12వ డివిజన్‌లో జనసేన, బీజేపీ బలపరిచిన అభ్యర్థి చెన్నుపాటి క్రాంతి శ్రీ, 17వ డివిజన్‌లో జనసేన, బీజేపీ బలపరిచిన అభ్యర్థి కోనేరు రాజేష్‌లకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో ప్రజలను కలుసుకుంటూ కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

ఈ సందర్భంగా ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ, విజయవాడ తూర్పు నియోజకవర్గంలోని మొత్తం 29 డివిజన్లలోనూ కూటమి అభ్యర్థులు విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మేయర్ అభ్యర్థి వంగవీటి రాధా భారీ మెజారిటీతో గెలుపొందడం తథ్యమని స్పష్టం చేశారు.ప్రజలు కూటమి పాలన పట్ల సంతృప్తిగా ఉన్నారని, అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి అభ్యర్థులకు ప్రజలు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. కూటమి అభ్యర్థులను గెలిపిస్తే విజయవాడ నగర రూపురేఖలను మార్చి, నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు.విజయవాడ నగరంలో డ్రైనేజీ సమస్యతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న ఇతర మౌలిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని ఎంపీ కేశినేని చిన్ని తెలిపారు. నగర ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ విజయవాడను సుందరమైన, అభివృద్ధి చెందిన నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.విజయవాడ సమగ్ర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రధాన లక్ష్యమని, అందుకోసం కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఎంపీ కేశినేని చిన్ని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు, చెన్నుపాటి గాంధీ, ఐలా ప్రతినిధులు, కార్యకర్తలు చిలకలపూడి లక్ష్మీ నరసింహ, కడియాల దుర్గాభవాని, మోటపర్తి వరలక్ష్మి, సుధీర్ మరియు ఆయా డివిజన్ డివిజన్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కుతుకులూరులో స్థానిక సంస్టల ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 23:** అనపర్తి మండలం కుతుకులూరు గ్రామంలో స్థానిక సంస్టల ఎన్నికల ప్రచారంలో పాల్గొన్ని, గ్రామంలోని పెద్దలను కలసి తమ మద్దతును కోరిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అనపర్తి నియోజకవర్గంలో కూటమి అభ్యర్థులు సంపూర్ణమైన విజయావకాశాలతో ముందుకు వెళ్తా ఉన్నారు. ప్రచారంలో పెద్ద ఎత్తున భారతీయ జనతా పార్టీ, తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ మూడు కలిసి పెద్ద ఎత్తున ప్రచార వ్యూహంతో ముందుకు వెళ్ళడం జరుగుతాఉంది. ఇప్పుడు కూటమి అభ్యర్థులు ఎక్కడైతే అనపర్తి మండలం కుతుకులూరు గ్రామంలో ప్రచారం నిర్వహించడం జరుగుతాఉంది. ముఖ్యంగా కుతుకులూరు గ్రామం గత అనేక సంవత్సరాలుగా పెద్ద ఎత్తున వైఎస్ఆర్సీపీ కి ఆధీకృతన గ్రామం అటువంటి గ్రామంలో ఇవాళ ఈ రెండున్నర సంవత్సరాల్లో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు పెద్ద ఎత్తున కూటమి అభ్యర్థులకి దీవెనలు అందించడం జరుగుతా ఉంది. ఊహించని విధంగా ఈరోజు గ్రామంలో ప్రజల నుంచి స్పందన కానవస్తా ఉంది. ముఖ్యంగా ఎంతో కాలంగా దాదాపుగా 30 సంవత్సరాలుగా పేరుకుపోయిన సమస్యల్ని రెండున్నర సంవత్సరాల్లో తీర్చడమే కాకుండా అత్యంత రైతులకు అవసరమైన కుతుకులూరు నుంచి సీతంపేటకు వెళ్ళే రోడ్డుని బీటీ రోడ్డుగా మార్పు చేయడం గాని , కుతుకులూరు నుంచి పులగుర్త వెళ్లే రోడ్డుని బీటీ రోడ్డుగా మార్చడం గాని, కుతుకులూరు గ్రామంలో అవసరమైన రోడ్లన్నిటిని సిమెంట్ రోడ్లుగా తయారు చేయడం గాని, అనేక అభివృద్ధి కార్యక్రమాల్ని పెద్ద ఎత్తున ఇవాళ నిర్వహించడం జరిగింది. ఎక్కడ చూసినా అభివృద్ధి నినాదం దానికి ప్రజల మద్దత్తు ఈ విధంగా కూటమి విజయవకాశాలు అద్భుతంగా ఉన్నాయి అనపర్తి నియోజకవర్గంలో ఇవాళ వైఎస్ఆర్సీపీ కి అభ్యర్థులు దొరకని పరిస్థితిని కూడా వాళ్ళు ఎదుర్కొంటా ఉన్నారు ఇప్పుడు కుతుకులూరు గ్రామంలో ఈ ప్రచారంలో నేను పాల్గొన్నప్పుడు ప్రజల దగ్గర నుంచి వచ్చే స్పందన ప్రత్యక్షంగా నేను చూడడం జరిగింది. చాలా అద్భుతంగా ఉంది. కుతుకులూరు గ్రామంలో ఇటు కూటమి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గాని,వార్డు మెంబర్స్ గాని, అదేవిధంగా ఈ రెండు ఎంపీటీసీ స్థానాలు గాని అత్యధిక మెజారిటీతో కైవసం చేసుకుంటుందనే ధీమాన్ని నేను వ్యక్తం చేసుకుంటూ నాలుగు మండలాల్లో కూడా ఇదే విధమైన విజయావకాశాలు ఉన్నాయి. అదే విధంగా ప్రజల నుంచి మద్దతు లభిస్తా ఉందని పవన్ కళ్యాణ్ చెప్పినట్టుగా 100% స్ట్రైక్ రేట్తో విజయం కైవసం చేసుకోవడం తధ్యం అని కూడా ఈ సందర్భంగా తెలియజేసుకుంటూ, కూటమి నాయకులందరూ ముఖ్యంగా ఈ కుతుకులూరు గ్రామంలో ఐకమత్యంతో చక్కగా ప్రచార కార్యక్రమంలో పాల్గొంటున్నారో వారందరికీ హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియచేసిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో తిరుమల రెడ్డి,బుల్లి రెడ్డి, కుతుకులూరు గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి మహిళా అభ్యర్థి కనావత్ హేమలత బాయి నామినేషన్



**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 23** ధర్మవరం నియోజకవర్గం పరిధిలో ముదిగుబ్బ: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పొడరాళ్లపల్లి ఎంపీటీసీ స్థానానికి కూటమి అభ్యర్థిగా కనావత్ హేమలత బాయి నామినేషన్ దాఖలు చేశారు. అన్‌రిజర్వ్‌డ్ మహిళల కేటగిరీకి కేటాయించిన ఈ స్థానం నుంచి ఆమె యువ మహిళా అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి దిగారు. ముదిగుబ్బ మండల పరిధిలో మొత్తం 17 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో రాజకీయ సందడి నెలకొంది. ఎంపీటీసీ సభ్యులు గ్రామీణ ప్రజల సమస్యలను మండల పరిషత్ స్థాయిలో ప్రస్తావించి, వాటి పరిష్కారానికి కృషి చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తారు. ఈ నేపథ్యంలో పొడరాళ్లపల్లి ఎంపీటీసీ స్థానానికి కూటమి అభ్యర్థిగా కనావత్ హేమలత బాయి నామినేషన్ దాఖలు చేయడం ద్వారా ఎన్నికల ప్రక్రియలో అధికారికంగా భాగస్వామ్యమయ్యారు.

## గాండ్లపెంట మండలంలో టీడీపీకి బిగ్ షాక్

**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరిన టీడీపీ శ్రేణులు**



**అంకుశం న్యూస్,గాండ్లపెంట,అక్టోబర్:23:** గాండ్లపెంట మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరుతోంది.వేపరాల పంచాయతీలో లోకేష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో 30 కుటుంబాలు తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా కదిరి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బి.ఎస్.మక్బుల్ పార్టీ కండువాలు కప్పి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.వీరిని స్వాగతించిన మండల కన్వీనర్ గజ్జల రవీందర్ రెడ్డి.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు,ప్రజా సంక్షేమ కార్యక్రమాలు,ప్రజల పట్ల పార్టీ చూపుతున్న నిబద్ధతపై విశ్వాసంతో పార్టీలో చేరిన నాయకులు,కార్యకర్తలకు ఆయన అభినందనలు తెలిపారు.ప్రజల సమస్యల పరిష్కారం కోసం,గ్రామాల అభివృద్ధి కోసం,ప్రజల పక్షాన నిలబడి నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు.గాండ్లపెంట మండలంలో పార్టీ శ్రేణుల ఐక్యత,కార్యకర్తల కృషి,ప్రజల మద్దతుతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని నాయకులు ధీమా వ్యక్తం చేశారు.రానున్న రోజుల్లో మరింత మంది ప్రజలు,నాయకులు పార్టీలో చేరే అవకాశం ఉందని పార్టీ శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## రామగిరి ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్



**అంకుశం న్యూస్,రామగిరి,అక్టోబర్:23:** నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా,సజావుగా సాగేలా తగు జాగ్రత్తలు తీసుకోండి జిల్లా ఎస్పీ.సత్యసాయి జిల్లాలో జెడ్పీటీసీ,ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ చివరి రోజు కావడంతో నామినేషన్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ ఐపీఎస్ స్వయంగా పరిశీలించారు.నామినేషన్ల దాఖలుకు చివరి రోజైన శుక్రవారం రామగిరి ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ స్వయంగా తనిఖీ చేసి,భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.నామినేషన్ల ప్రక్రియ సజావుగా,త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని,నామినేషన్ కేంద్రంలోకి అవసరానికి మించి వ్యక్తులను అనుమతించరాదని ఆదేశించారు.నామినేషన్లు దాఖలు చేసే అభ్యర్థులను మాత్రమే నిబంధనల మేరకు కేంద్రంలోకి అనుమతించాలని, ప్రక్రియ పూర్తయిన వెంటనే వారు బయటకు వెళ్లేలా చూడాలని సూచించారు.బందోబస్తులో ఉన్న పోలీస్ సిబ్బంది ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా పాటిస్తూ విధులు నిర్వర్తించాలని,ప్రజలు గుంపులుగా చేరకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నామినేషన్ కేంద్రం చుట్టూ 100 మీటర్ల పరిధిలో పటిష్ట భద్రత కల్పించి,ఎన్నికల నిబంధనలు కచ్చితంగా అమలయ్యేలా చూడాలని స్పష్టం చేశారు.నామినేషన్ల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా అప్రమత్తంగా ఉండాలని,శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.ఈ తనిఖీ సందర్భంగా నామినేషన్ కేంద్రం వద్ద బందోబస్తు విధుల్లో ఉన్న ధర్మవరం సబ్ డివిజన్ డీఎస్పీ బి.వి. జగన్నాథ్ రాజు,సీఐ మహమ్మద్ అలీ,ఎస్ఐలు మరియు ఇతర పోలీస్ సిబ్బందికి జిల్లా ఎస్పీ దిశానిర్దేశం చేశారు.

## ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో ప్రశాంతంగా నిర్వహిస్తాం

**ఇంకా ఎవరైనా అభ్యర్థులుంటే దాఖలు చేసుకోండిలి**

**నామినేషన్ల దాఖలుకు ఎవరైనా అడ్డుకుంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలి**

**జిల్లా ఎస్పీ పి.జగదీష్**



**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం అక్టోబర్ 23** అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఎవరైనా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లాలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలలో అర్హులైన అభ్యర్థులు ఎలాంటి భయం, ఒత్తిడి, అడ్డంకులు లేకుండా స్వేచ్ఛగా నామినేషన్లు దాఖలు చేసుకోవచ్చని జిల్లా ఎస్పీ పి.జగదీష్ విజ్ఞప్తి చేశారు. ఎవరైనా అభ్యర్థులను నామినేషన్లు దాఖలు చేయకుండా అడ్డుకోవడం, బెదిరించడం లేదా ఇతర రూపాల్లో ఆటంకాలు కలిగించడం వంటి ఘటనలు ఎదురైతే వెంటనే సంబంధిత ఎస్ హెచ్ ఓ, సి.ఐ లు లేదా డీఎస్పీల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అటువంటి ఫిర్యాదులపై విచారణ జరిపి, నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ఉపేక్షించబోమని, నామినేషన్ల దాఖలుకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడంతో పాటు అవసరమైన సందర్భాల్లో అభ్యర్థులకు తగిన పోలీసు రక్షణ కల్పిస్తామని ఎస్పీ భరోసా ఇచ్చారు. ప్రజాస్వామ్యబద్ధంగా, స్వేచ్ఛగా ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## అనంతపురం నగరాన్ని మళ్లీ అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి

**వైయస్సార్ సీపీ మేయర్ అభ్యర్థి సి.రమేష్....**



**అంకుశం న్యూస్, అనంతపురం, అక్టోబర్:23** అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రహీమ్ ఖాద్రి మస్జీద్( ఖబ్రస్తాన్), నూరని మస్జీద్ ల సమీపంలో వైయస్సార్ సీపీ మేయర్ అభ్యర్థి సి.రమేష్ మైనార్టీ ముఖ్య నాయకులు లతో కలిసి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనతో పాటు కార్పొరేటర్ అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి హయాంలో ముస్లిం మైనార్టీలకు జరిగిన మేలును వివరించారు. అనంతపురం నగరాన్ని మళ్లీ అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు అనంత చంద్రారెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఫయాజ్, వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్, వైస్సార్సీపీ రాష్ట్ర సెక్రటరీ గౌస్ బేగ్, రాష్ట్ర మైనారిటీ విభాగం సెక్రటరీ నదీమ్, మైనార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా బీజేపీ మహిళా ప్రచారం



**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 23** ధర్మవరం బీజేపీ మహిళలు పలు వార్డులలో పోటీ చేయగా వారి విజయం కోసం మంత్రి సత్య కుమార్ సతీమణి శ్రీ మతి త్రివేణి బీజేపీ మహిళా అభ్యర్థులతో కలసి ఇంటింటా బీజేపీ ప్రచారం చేశారు. దేశానికీ బీజేపీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమశీ గురించి ఆమె ప్రచారం చేశారు. ఈ ప్రచారం లో 46 వార్డు అభ్యర్థి జింకా భారతి, 16 వార్డు అభ్యర్థి కృష్ణాపురం రజియా బేగం, 19 వార్డు అభ్యర్థి గుండా పద్మావతి తదితరులు బీజేపీ మహిళలు జిల్లా బీజేపీ మహిళలు తదితరులు పాల్గొన్నారు

## అనపర్తి నియోజకవర్గ ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులకు బీ-ఫారంలను అందించిన మాజీఎమ్మెల్యే సత్తి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్:** అనపర్తి నియోజకవర్గ స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేస్తున్న అనపర్తి మండల జడ్పిటిసి అభ్యర్థి కొండేటి భీమేశ్వర స్వామి (భీమేష్), బిక్కవోలు మండల జడ్పిటిసి అభ్యర్థి కొవ్వూరి సుజాత, పెదపూడి మండలం జడ్పిటిసి అభ్యర్థి గుత్తుల వీర వెంకట సత్యనారాయణ (రమణ), రంగంపేట మండల జెడ్పిటిసి అభ్యర్థి లంక చంద్రదుర్గ కు బీ-ఫారంలను అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో అనపర్తి మండల కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), కొవ్వూరి రామిరెడ్డి (రాము), లంక చంద్రన్న, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సాంబత్తుల చంటి, యాసిడ్ రాము, సత్తి శ్రీనివాసరెడ్డి, మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ బషీర్, డి. చైతన్య, వాసంశెట్టి కోటేశ్వరరావు, సుబ్రహ్మణ్యం, తేతల చిన్న వెంకటరెడ్డి, మణికంఠ, వాసంశెట్టి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎవరైనా ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు

**అనంతపురం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్**



**అంకుశం న్యూస్అనంతపురం, అక్టోబర్ 23:** అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహి స్తామనిరాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు జిల్లాలో ఎంఎ టీసీ, జడ్పీటీసీ ఎన్నికల నామిన ేషన్ల ప్రక్రియను పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తున్నామని అనంతపురం జిల్లా కలెక్టర్ ఒ జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నామినేషన్లు దాఖలు చేయడానికి వచ్చే అభ్యర్థులను ఎవరైనా అడ్డుకున్నా లేదా భయభ్రాంతులకు గురిచేసినట్లు ఫిర్యాదులు వస్తే, అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటారని స్పష్టం చేశారు. నామినేషన్ వేసేందుకు వెళ్తున్న సమయంలో ఎవరైనా అడ్డంకులు సృష్టించినా లేదా అడ్డుకున్నా వెంటనే సంబంధిత రిటర్నింగ్ అధికారులు, పోలీస్ లేదా రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకురావాలనీ, ఆ మేరకు పోలీసులు, అధికారులు వారు నిర్భయంగా నామినేషన్ దాఖలు చేసేందుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తారనీ తెలిపారు. నిబంధనల ప్రకారం అర్హులైన అభ్యర్థులందరి నామినేషన్లను స్వీకరించాలని ఇప్పటికే రిటర్నింగ్ అధికారులకు (=ాం) స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని తెలిపారు.ఎన్నికల ప్రక్రియలో ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించేందుకు అధికార యంత్రాంగం నిరంతరం సిద్ధంగా ఉందని, అభ్యర్థులు ఎటువంటి భయాందోళనలు లేకుండా స్వేచ్ఛగా తమ నామినేషన్లను దాఖలు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహాలు వేగవంతం

**కౌంటింగ్ హాళ్లు, స్ట్రాంగ్ రూమ్‌లను తనిఖీ చేసిన శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్**



**అంకుశం న్యూస్ పెనుకొండ, అక్టోబర్ 23:** శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి శ్యామ్ ప్రసాద్, ఈరోజు పెనుకొండ డివిజన్ పరిధిలోని పెనుకొండ మండలంలో విస్తృతంగా పర్యటించారు. రాబోయే స్థానిక సంస్థలు, మున్సిపల్, జెడ్పీటీసీ, మరియు ఎంపీటీసీ ఎన్నికల ఏర్పాట్లను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పెనుకొండ ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ , అక్కడ జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. నామినేషన్ల పరిశీలన తీరును అధికారులతో సమీక్షించి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల ప్రకారం ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల కౌంటింగ్ మరియు భద్రతా ఏర్పాట్లలో భాగంగా పెనుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల పరటాల డిగ్రీ కళాశాల లలో ఏర్పాటు చేస్తున్న కౌంటింగ్ హాళ్లు మరియు స్ట్రాంగ్ రూమ్‌లను కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాలు, పకడ్బందీ భద్రతా చర్యలు, మరియు ఇతర ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో చర్చించారు. పోలింగ్, కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు తగిన సూచనలు చేశారు.ఈ పర్యటనలో పెనుకొండ ఆర్డీఓ ఆనంద్ కుమార్,పెనుకొండ మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్,పెనుకొండ డిఎస్పి,పెనుకొండ తహసీల్దార్ స్వాతి,స్థానిక ఎన్నికల అధికారులు మరియు వివిధ శాఖల ప్రముఖులు పాల్గొన్నారు.

## తిరుమలలో అన్నదానానికి విరాళం



**అంకుశం న్యూస్ తిరుమల అక్టోబర్ 23** గూడూరుకు చెందిన శ్రీ పుట్టి వేంకటేశ్వర్లు అనే భక్తుడు టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు గురువారం రూ.33,00,116 విరాళంగా అందించారు. ఈ మేరకు దాత తరఫున వారి ప్రతినిధి మోహన్ కుమార్ రెడ్డి తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో క్యాంపు కార్యాలయంలో అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో విడపనకల్ మండలం హావలిగి వద్ద తాత్కాలిక అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్



**అంకుశం న్యూస్ విడపనకల్ అక్టోబర్ 23 :** స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా విడపనకల్ మండలం, హావలిగి గ్రామం వద్ద ఏర్పాటు చేసిన తాత్కాలిక అంతర్రాష్ట్ర సరిహద్దు తనిఖీ కేంద్రం కు(చెక్ పోస్ట్) ఎక్సైజ్ సిబ్బందిని కేటాయించారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎలక్షన్ కోడ్) ముగిసే వరకు ఈ చెక్ పోస్ట్ వద్ద సిబ్బంది నిరంతరం తనిఖీ విధులు నిర్వర్తిస్తారని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. కర్ణాటక రాష్ట్రంలోని రూపనగుడి వైపు నుండి ఆంధ్రప్రదేశ్‌లోని హావలిగి గ్రామానికి వచ్చే మార్గంలో ప్రయాణించే ప్రతి వాహనాన్ని సిబ్బంది క్షుణ్ణంగా పరిశీలించి తనిఖీ చేస్తారు. అక్రమ మద్యం, ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రభావితం చేసేందుకు తరలించే నగదు, ఉచిత వస్తువులు, ఇతర ఎన్నికల సామగ్రి పూర్తిస్థాయిలో అడ్డుకోవడం మరియు నియంత్రించడమే ఈ చెక్ పోస్ట్ ప్రధాన ఉద్దేశం. ఈ తనిఖీ కేంద్రం వద్ద ఉరవకొండ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఆర్. రవిచంద్ర, బి.ఎమ్.పి.పి. ఇన్స్పెక్టర్ హసీనా భాను మరియు సిబ్బందితో కలిసి పలు వాహనాలను తనిఖీ చేశారు.

## 18 వ చేనేత వార్డులో టీడీపీ కౌన్సిలర్ పల్లెం కృష్ణ ప్రచారం



**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 23** చేనేత సంక్షేమశీ కోసం కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వం అభ్యర్థులను గెలిపించాలని రాష్ట్ర చేనేత బీజేపీ నాయకులు గిర్రాజు నాగేష్ కోరారు ఆయన శుక్రవారం 18 వ వార్డు టీడీపీ అభ్యర్థి చేనేత వర్గానికి చెందిన పల్లెం కృష్ణ విజయం కోసం మరియూ కూటమి అభ్యర్థుల విజయం కోసం ప్రచారం చేశారు. ఈ కార్యక్రమం లో వార్డు టీడీపీ అభ్యర్థి పల్లెం కృష్ణ ప్రచారం లో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ 18 వ వార్డు అభివృద్ధి కోసం కృషి చేస్తానని ధర్మవరం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి పరిటాల శ్రీ రామ్ ఆదేశాల తో పోటీ చేస్తున్న తనను గెలిపించాలని కోరారు.

## పట్టణ అభివృద్ధి మా ధ్యేయం.....

**ధర్మవరం టీడీపీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి పరిసే సుధాకర్**



**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 23** ధర్మవరం అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ ఎంతో కృషి చేస్తుందని కూటమి ప్రభుత్వం అందరి సంక్షేమశీ కోసం ప్రగతి బాటలో నడుస్తోందని ధర్మవరం మున్సిపల్ చైర్మన్ టీడీపీ అభ్యర్థి పరిసే సుధాకర్ పేర్కొన్నారు. ధర్మవరం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి పరిటాల శ్రీరామ్ ఆదేశాలతో పోటీ చేస్తున్న ఆయన ధర్మవరం టీడీపీ నాయకులతో కలసి శుక్రవారం ధర్మవరం లో పలు వార్డులలో ఇంటింటా ప్రచారం చేశారు. ఈ ప్రచారం లో రాష్ట్ర టీడీపీ నాయకులు కమతం కాటమయ్య నీలయ్య గారి ఫణి కుమార్, సందా రాఘవ అంబటి సనత్, తలారి రమేష్ శ్రీ శైలం పురుషోత్తం గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## గాండ్లపెంట మండల వైసీపీకి గట్టి ఎదురుదెబ్బ టీడీపీలోకి కీలక నాయకులు




**అంకుశం న్యూస్,కదిరి,అక్టోబర్:23:** కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో గాండ్లపెంట మండలం,వేపరాల్ల పంచాయతీ,తాళ్ల కాలవ గ్రామానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు.కదిరి నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే టీడీపీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.టీడీపీలో చేరిన ముఖ్య నాయకులు మాజీ సర్పంచ్ ఖలీల్,మహబూబ్ బాషా,కలీముల్లా,అల్లా బకాష్,దస్తగిరి, సద్దాం,వేణు,మహమ్మద్,జగన్మోహన్,శోభారాణి,షాకీర్ భాష తదితరులు.కూటమి ప్రభుత్వ అభివృద్ధి,కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై,ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ నాయకత్వంపై విశ్వాసంతో తెలుగుదేశం పార్టీలో చేరినట్లు నాయకులు తెలిపారు.కదిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న కృషికి తోడుగా నిలిచి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గాండ్లపెంట మండల టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీ విజయం కోసం ప్రచారం



**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 23** ధర్మవరం మున్సిపల్ చైర్మన్ టీడీపీ అభ్యర్థి పరిసే సుధాకర్ విజయం కోసం 36 వార్డు అభ్యర్థి బెస్త సుకన్య, 37 వార్డు అభ్యర్థి తలారి చంద్రమోహన్ బాబు, మరియూ ధర్మవరం టీడీపీ నాయకులు సందా రాఘవ తదితరులు టీడీపీ గెలుపు కోసం ఇంటింటా ప్రచారం చేశారు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలు నిజం చేయాలంటే టీడీపీ ని గెలిపించాలని వారు కోరారు

## ఎమ్మెల్యే వేగుళ్ళకు కృతజ్ఞతలు తెలిపిన జనసేన జడ్పీటీసీ అభ్యర్థి దాసి కుమారి

**అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కూటమి శ్రేణులకు ఎమ్మెల్యే వేగుళ్ళ పిలుపు**



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 23:** కపిలేశ్వరపురం మండల జడ్పీటీసీ స్థానానికి కూటమి బలపరిచిన జనసేన అభ్యర్థి దాసి మీనా కుమారి శుక్రవారం మండపేట టీడీపీ కార్యాలయంలో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్లకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ కూటమి తరఫున పోటీ చేస్తున్న దాసి మీనా కుమారి అత్యధిక మెజార్టీతో విజయం సాధించి, తూర్పుగోదావరి జిల్లా తొలి జిల్లా పరిషత్‌లో అడుగుపెట్టాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ఆమెను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. కపిలేశ్వరపురం మండలంలోని జనసేన, బీజేపీ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కష్టపడి పనిచేసి కూటమి అభ్యర్థి దాసి మీనా కుమారిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కూటమి ఐక్యతను చాటుతూ ప్రతి ఒక్కరూ ఎన్నికల విజయానికి కృషి చేయాలని కోరారు.

## నల్లచెరువు జడ్పీటీసీగా పరిటాల శ్రీరామ్ నామినేషన్...

**స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేస్తామన్న శ్రీరామ్...**



**అంకుశం న్యూస్,కదిరి, అక్టోబర్:23** శ్రీ సత్యసాయి జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల వేళ సరికొత్త రాజకీయాలు తెరపైకి వచ్చాయి. ఎవరూ ఊహించని విధంగా ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్, కదిరి నియోజకవర్గంలోని నల్లచెరువు జడ్పీటీసీ స్థానానికి నామినేషన్ దాఖలు చేశారు.కొత్తచెరువులోని జిల్లా పరిషత్ కార్యాలయంలో ఎలాంటి హడావుడి లేకుండా, అత్యంత సాదాసీదాగా ఆయన ఈ నామినేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ వెంట కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఎం.ఎస్. రాజు తదితరులు పాల్గొన్నారు. నామినేషన్ దాఖలు చేసిన అనంతరం పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులు మున్సిపల్, జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల్లో అన్ని చోట్లా క్లీన్ స్వీప్ చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో లాగా దౌర్జన్యాలు, బెదిరింపులు, దాడులు ఇప్పుడు లేవని స్పష్టం చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ఎన్నికల ప్రక్రియ అత్యంత ప్రశాంతంగా జరుగుతోందని, ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా నామినేషన్లు వేసుకునే అనుకూల వాతావరణం ఉందని చెప్పారు. ప్రజాస్వామ్యబద్ధంగా అర్హులైన ప్రతి ఒక్కరితోనూ నామినేషన్లు వేయించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టమైన సూచనలు చేశారని శ్రీరామ్ గుర్తుచేశారు. సీఎం ఆదేశాల ప్రకారమే ఇవాళ తమతో పాటు ఇండిపెండెంట్లు, అన్ని రాజకీయ పార్టీల వారు ఎటువంటి భయం లేకుండా స్వేచ్ఛగా నామినేషన్లు వేశారని తెలిపారు. గత మూడు రోజులుగా ఈ నామినేషన్ల ప్రక్రియ అంతా ప్రశాంతంగా సాగిందన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో చేపడుతున్న సంక్షేమం, ప్రగతిని చూసి ప్రజలు కచ్చితంగా తమ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపిస్తారని పరిటాల శ్రీరామ్ అన్నారు. పరిటాల శ్రీరామ్ జడ్పీటీసీ అభ్యర్థిగా బరిలోకి దిగడంతో ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా కూటమి శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహం కనిపించింది.

## గార్లదిన్నె మండల కూటమి ఎంపీపీ అభ్యర్థిగా దీప్తి రెడ్డి నామినేషన్....




**అంకుశం న్యూస్, గార్లదిన్నె, అక్టోబర్:23** గార్లదిన్నె మండల కూటమి ఎంపీపీ అభ్యర్థిగా దీప్తి రెడ్డి నామినేషన్ దాఖలు కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు.శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ , ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసా నాయుడు, ఏపీ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ శింగనమల నియోజకవర్గ పరిశీలకులు సుబ్బారెడ్డి రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.ఈ నామినేషన్ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముంటిమడుగు శ్రీనివాస్ రెడ్డి, పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని తమ ఐక్యతను చాటారు. గార్లదిన్నె మండల అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి అభ్యర్థి విజయానికి సమష్టిగా కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

## సి ఎస్ పురం జడ్పిటిసి అభ్యర్థిగా కోటపాటి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న బైరెడ్డి, దారపనేని, గుర్రం



**కనిగిరి అక్టోబర్ 23 అంకుశం న్యూస్** మార్కాపురం జిల్లా, కనిగిరి నియోజకవర్గం, సి ఎస్ పురం మండల కూటమి జెడ్పిటిసి అభ్యర్థిగా కోటపాటి జనార్దన్ రావు జిల్లా కేంద్రమైన మార్కాపురంలో నామినేషన్ శుక్రవారం దాఖలు చేశారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, పీసీ పల్లి మాజీ సింగిల్ విండో అధ్యక్షులు గడ్డం బాలసుబ్బయ్య, తలకొండపాడు వెంకటేశ్వర్లు,కనిగిరి ఏఎంసీ వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు, మోపాడు టిడిపి నాయకులు గుర్రం వెంకటేశ్వర్లు, కనిగిరి కూటమి జెడ్పిటిసి అభ్యర్థి దంతులూరి ప్రకాశం, బైరెడ్డి జస్వంత్ రెడ్డి, గళ్ళ చెన్నయ్య, పోలు సుధాకర్ రెడ్డి, మేడసాని రమణయ్య, తిరుపతిరావు, తిరివీధి చంద్ర, కోటపాటి వెంకటేశ్వర్లు, యరశింగ్ రాయుడు, తదితర టిడిపి శ్రేణులు కోటపాటి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.